

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,26 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## ప్రధాని మోడీ చారిత్రాత్మక నిర్ణయం

- రిలయన్స్ మాల్‌లో పరిశీలన - వినియోగదారులతో మాటామంతి
- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** దేశంలో వస్తు సేవల పన్ను రేట్లు (జిఎస్టీ)తగ్గించి చరిత్రత్మాక నిర్ణయంతో ప్రజలకు ఆర్థిక భద్రతను పెంపొందించారని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ప్రశంసించారు. జిఎస్టి తగ్గింపు అమలు తీరును పరిశీలించేందుకు గురువారం తాడేపల్లిగూడెం వచ్చిన కేంద్రమంత్రిస్థానిక రిలయన్స్ స్మార్ట్ మాల్‌లో నిత్యవసర వస్తువులు, వినియోగ వస్తువులధరలనుపరిశీలించారు.మాల్‌లోని సిబ్బందిని జీఎస్టీ తగ్గించక ముందు, తగ్గించిన తర్వాత వివిధ వస్తువుల ధర వరలను అడిగి తెలుసుకున్నారు. వస్తువులు కొనుగోలు నిమిత్తం మాల్‌కు వచ్చిన వినియోగదారులను జిఎస్టి తగ్గింపుపైవారి అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేంద్ర మంత్రి శ్రీనివాస్‌వర్మ విలేకరులతో మాట్లాడితూ గతంలో ఏ ప్రభుత్వము అమలు చేయని విధంగా వస్తు సేవల పన్ను రేట్లను తగ్గించి సామాన్య పేద ప్రజలుపై ఆర్థిక భారాన్ని తగ్గింపు చేసిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. తొలుత శ్రీనివాస్ వర్మకు బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, కంచుమర్తి నాగేశ్వరరావు, కోట రాంబాబు, రామగాని

తరువాయి 2లో..

## పేదోడికి ఊతం

- పీఎంఎవై 2.0 కింద వ్యయం పెంపు
- 1 లక్షన్నర నుంచి 2.5 లక్షలకు
- ఏలూరు జిల్లాలో 1600 ఇళ్ళు మంజూరు



**ఏలూరు, సూర్యప్రతినిధి :** వివధ వర్గాలను ఆకట్టు కోవడానికి కూటమి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ సక్సెస్ అయిందని ప్రభుత్వ వర్గాలలోధీమా కనిపిస్తుంది.దీనికి అదనంగా కేంద్ర సాయం తీసుకొంటోంది. పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయటమే కాకుండా ఏకంగా వ్యయం పెంచేందుకు ఈమధ్య కొత్తనిర్ణయం తీసు కొంది. ఇంతకుముందు పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి వీలుగా లక్షా 80వేలు సమాకూర్చే వారు. ఇవి ఎంత మాత్రం సరిపోవడం లేదని పేదలు ఒకింత అసంతృప్తి తో ఉన్నారు. చాలా కాలం నుంచి వ్యయం పెంచాలని డిమాండ్ పెరిగింది. దీనికి తోడు గత ప్రభుత్వ హయాంలో చాలా ఇళ్ళు నిర్మాణంకు నోచుకోలేదు. దీనితో ఈమధ్యనే కేంద్రం ప్రతి యేటా పీఎం ఎవై కింద రాష్ట్రాలకీ ఇళ్లని కేటాయిస్తోంది. ఇలా కేటాయించిన ఇళ్లతో కలిపి రాష్ట్ర ప్రభుత్వంకు మరిన్ని ఇళ్ల నిర్మాణంకు ప్రతియేటా లక్ష్యం నిర్ణయి స్తోంది. ఈసారి కూడా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0కింద యూనిట్ వ్యయాన్ని సైతం పెంచాలని నిర్ణయించింది. తాజా నిర్ణయంతో పేదలకు కొంతమేర ఖర్చులుకలిసి రానున్నాయి. ఇప్పటికేచాలా కాలనీలలో

తరువాయి 2లో..

## ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యం

### స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశు భ్రతతోనే ఆరోగ్యం,ఆనందం, ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.స్వచ్ఛతహి సేవ 2025లో భాగంగా లి"ఏక్ దిన్..ఏక్ గంట..ఏక్ సాత్ స్వచ్ఛత" కార్యక్రమంలో గురువారం భీమవరం పట్టణంలో పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద అడ్వెర్డాన్ ట్యాంక్ చుట్టూ మున్సిపల్ కార్పొరేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు మెప్మా, మహిళలు చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కొడవలి చేతపట్టి,చెత్తను తొలగించి,పరిశుభ్రతపై ప్రజలలో చైతన్యం కల్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యం తోనే పరిశుభ్రత సాధ్యమని అన్నారు. ప్రధానమంత్రి,

తరువాయి 2లో..

## ప్రభుత్వ భూములు ఉండగా గిరిజనులవే కావాలా ?

- గ్రామ సభల తీర్మానాలు సుప్రీం తీర్పుతో సమానం
- నేవి ఆయుధ డిపో పేరుతో చేస్తున్న భూసేకరణ నిలిపివేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో :** ప్రజలు వ్యతిరేకిస్తున్న నేవి ఆయుధ డిపో పేరుతో చేస్తున్న భూ సేకరణను వెంటనే నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

తరువాయి 2లో..

## శ్రమదానంతో స్వచ్ఛ నగరంగా ఏలూరు






**ఏలూరు,మేజర్‌న్యూస్:**శ్రమదానంతో ఏలూరు నగరాన్ని స్వచ్ఛఏలూరుగా తీర్చిదిద్దడానికి సంకల్పిం చామని నగరపాలకసంస్థకో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు.స్వచ్ఛత హీ సేవ-2025 కార్యక్రమంలో భాగంగా స్థానిక పంపుల చెరువు ప్రాంగణంలో శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సారధ్యంలో,డిప్యూటీ మేయర్లు,కార్పొరేటర్లు మున్సి పల్ అధికారులు సిబ్బంది,నగర ప్రజలు అందరం కలిసి శ్రమదానం చేసి ఏలూరు నగరాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమానికి

తరువాయి 2లో..

## అంబికా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పుట్టా మహేష్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు సత్రంపాడులో అంబికా దేవి ఆలయాన్ని గురువారం సాయంత్రం ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ దర్శించుకున్నారు .అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్.తన నివాసానికి వచ్చిన ఎంపీకి సాదర స్వాగతం పలికి అల్పాహార విందు ఇచ్చారు అంబికా కృష్ణ.అదే సమయంలో అక్కడికి వచ్చిన బీజేపీ రాజ్యసభసభ్యులు

తరువాయి 2లో..

# ప్రభుత్వ భూములు ఉండగా గిరిజనులవే కావాలా ?

డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు జరపడమే భూసేకరణ కోసమే నన్నట్లుందని, నిన్న పరిశ్రమల శాఖామంత్రి 6వేల ఎకరాలు సేకరించినా ఒక్కరికి కూడా ఉపాధి కల్పించ లేదని అసెంబ్లీలో అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేవీ ఆయుధ డిపో విషయంలో ఏలూరు ఎం.పి. పుట్టా మహేష్ కుమార్, ఎం.ఎల్.ఎ. బాలరాజు, నేవీ అధికారులు, జిల్లా కలెక్టర్ చేసిన ప్రకటనలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సిపిఎం కేసులకు భయపడదని, ప్రజా సమస్యలపై నిబద్ధతతో పోరాడుతుందని స్పష్టం చేశారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో 1600 ఎకరాల విస్తీర్ణంలో 2 వేల కోట్ల రూపాయలతో నావిక విభాగానికి అవసరమైన ఆయుధాల డిపోను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. పీసా గ్రామ సభల్లో ఇప్పటికే 3 సార్లు ఈ ఆయుధ డిపోను అక్కడి ప్రజలంతా మాకు వద్దని ముక్తకంఠంతో తెలుపుతున్నా స్థానిక ఎం.పి., ఎం.ఎల్.ఎ., జిల్లా కలెక్టర్లు డిపో నిర్మాణానికి భూసేకరణ పుర్తయిందని ప్రకటించడం అన్యాయమన్నారు.పీసా గ్రామసభల తీర్మానం సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని, ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు.ఆయుధ పరిశ్రమ నిర్మించడానికి ప్రజలు సహకరిస్తే భూమి పరిహారం, ఇల్లుకు ఇల్లు ప్యాకేజీ ఇస్తామని,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మోసపూరిత వాగ్దానాలు ఒక ప్రక్క చేస్తూ కొందరు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని తప్పుడు ప్రచారాలు మరో ప్రక్క చేయడం ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు తగదన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టులో నిర్వాసితులయిన లక్ష కుటుంబాల్లో కేవలం 10వేల కుటుంబాలకు కూడా పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించలేదని తెలిపారు. ఇందుకు ఎం.ఎల్.ఎ.ప్రజల వద్దకు వెళ్ళి వారితో మాట్లాడాలని సూచించారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి, కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఆయుధ డిపో విషయంలో గిరిజనులు చేస్తున్న శాంతియుత నిరసనలను అడ్డుకొనేందుకు,వారికి అండగా నిలబడుతున్న వామపక్ష పార్టీలు, ముఖ్యంగా సిపిఎం పార్టీ నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.గిరిజన మహిళలపై దాడికి పాల్పడం దారుణ మన్నారు. పోలీసులను ఉపయోగించి సెక్షన్ 144, 30లను పెట్టి గిరిజను లను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నేతలపై పిడి యాక్టును మోపాలనుకున్నట్లు తెలుస్తోందన్నారు. విలేఖర్ల సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, ఆర్. లింగరాజు, ఎం.నాగమణి,జి.రాజు,కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ ఎండిని కలిసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**విజయవాడ / నరసాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రమత్స్య కార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు బీసీ వెల్ఫేర్ ఎండి మల్లికార్జున్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో కలిసిన పెద్దిరాజు రాష్ట్రంలో ఉన్న మత్స్యకార సోదరులను ఆదుకోవాలని కూటమిప్రభుత్వం రాబోయే కాలంలో ఆదరణ 3 పథకం ద్వారా మత్స్యకారులకు సముద్రం లోతులో ఉండే మత్స్య సంపద కనిపెట్టే పరికరాలను కూడా అరుణ పథకం ద్వారా అందజే యాలని కోరారు. పడవలు వలలు ఐసు బాక్సులు ఎలక్ట్రానిక్ వాహనాలు మత్స్యకారులకు ఉపయోగపడే ఇతర సామగ్రిని ఆదరణ పథకం ద్వారా అధిక నిధులు కేటాయించి మత్స్యకా రులను ఆర్థికంగా స్థిరపడే విధంగా నిధులు మంజూరు చేయాలని పెద్దిరాజు కోరారు.

## అంబికా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పుట్టా మహేష్

మొదటిపేజి తరువాయి

పాకా సత్యనారా యణతో కాసేపు ముచ్చటించారు. కొద్దిసేపు కుశల ప్రశ్నల అనంతరం అంబికాకృష్ణతో కలిసి సత్రంపాడు అంబికా పరమేశ్వరి ఆలయాన్ని ఎంపి సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపి మాట్లాడుతూ దసరా పండుగ సమయంలో ఇక్కడ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా పెట్టుకున్నానని చెప్పారు.

ఏలూరు జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న పనులన్నీ విజయ వంతం కావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. 12 అర్వోబీల నిర్మాణ పనులు జనవరి నుంచి మొదలయ్యే అవకాశం ఉందని, ప్రతిష్ఠాత్మకమైన నేవీ డిపో ప్రాజెక్ట్ కూడా మన ఏలూరు జిల్లాకు వచ్చిందని, అలాగే మంచి గిట్టుబాటు ధరలు రావడంతో పొగాకు, పామాయిల్ రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి అవసరమైన అధునాతన వైద్య పరికరాలు, రెండు అంబులెన్సు వచ్చాయన్నారు. ఈవిధంగా ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి చేసే ప్రతి పనికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి హెల్పింగ్ యూత్ చేయూత..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలోని పేరవరం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో వేమగిరి చిన్న పూరిల్లు గురువారం పూర్తిగా దగ్ధమైంది.

సర్వం కోల్పోయిన కుటుంబానికి ఏలేశ్వరం హెల్పింగ్ యూత్ సభ్యులు తమ వంతుగా సాయి మందించారు. బాధితుడు వేమగిరి చిన్న కుటుంబానికి బియ్యం,వంట సామాగ్రి, 2000 రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ యూత్ సభ్యులు ముద్దుల స్వరూప్, ఎస్కే అలీషా, బండి కోటి,రామ్ లాల్, పర్వత శివ, సిహెచ్ లక్ష్మణ్, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఓజి ప్రీమియర్ షో వేడుకలు

**సిటీ వైడ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పూల శ్రీను (కోమాకుల శ్రీను) ఆధ్వర్యంలో సంబరాలు**

**అటు సినిమాలు, ఇటు రాజకీయాలు రెండింటా ట్రెండ్ సెట్టర్ పవర్ స్టార్ : రెడ్డి అప్పల నాయుడు**





**ఏలూరు,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీనటులు పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా ప్రీ రిలీజ్ ను పురస్కరించుకుని ఏలూరు సిటీ వైడ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పూల శ్రీను (కోమాకుల శ్రీను) నేతృత్వంలో ఏలూరులో ప్రీ రిలీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి ఏలూరు పట్టణంలోని స్థానిక విజయలక్ష్మి థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు , జనసేన నాయకులు నారా శేషు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి, అభిమానులకు, పార్టీశ్రేణులకు అందించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఓజి మానియా నడుస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ తనకు గుర్తింపునిచ్చిన కళామతల్లికి ఓ పక్క సేవలు అందిస్తునే, మరో పక్క తనకు అధికార బాధ్యతలు ఇచ్చిన ప్రజలకు సేవ చేస్తూ తరిస్తున్నారని అన్నారు. జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చారిత్రాత్మక నిర్ణయం

మొదటిపేజి తరువాయి

సత్యనారాయణ, చిట్యాల రాంబాబు, పాటే నాగేశ్వరరావు, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, కసిరెడ్డి నాగ దుర్గ, సన్నిధి లక్ష్మి దుర్గ, కళ్యాణి, కర్రి విజయ ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, కొండపల్లి నగేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటరాంబాబు,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినం బాలకృష్ణ,బీజేపీ జిల్లా నాయకులు గట్టిం మాణిక్యాల రావు, అడపా రమేష్,మారిశెట్టి నరసింహమూర్తి, తుమరాడ చిన్న,కంచెర్ల రాజా,పెంటపాడు మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీనివాస్, రాజా బాలాజీ, రవి నారాయణ, ఆరాధ్యుల అంజి, పెంటపాడు మండలం,రూరల్ మండలం, అభిమానులు పాల్గొన్నారు.

## పేదోడికి ఊతం

మొదటిపేజి తరువాయి

పూర్తిగా నిలిచి పోయిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి సిందిగా గృహ నిర్మాణ శాఖను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. సాధ్య మైన మేర పేదలకు వివరించి పనుల్లో వేగం పెంచాలని కోరారు.

**- జిల్లాకు కొంత మేలు -** ప్రధాన మంత్రి అవాస్ యోజన అర్బన్ 2.0 కింద ఒక్క ఏలూరు జిల్లాలోనే వందల మంది పేదలకు నిర్మాణం వ్యయం కొంచెం కలిసి రానుంది.ప్రతి యూనిట్‌కు2.50లక్షలు సమాకూర్చ బోతున్నారు.దీనిలో కేంద్రం వాటా లక్షన్నార రూపాయలు కాగా రాష్ట్ర వాటాగా మరో లక్ష కేటాయిస్తారు వాస్తవానికి జిల్లాకు పీఎం ఎవై కింద 1600 ఇళ్ళు మంజూరు చేసారు. పేద వర్గాలకు ఎక్కడయినా ఇంటిస్థలం ఉండి ఇళ్ళు కట్టలేని వారున్నారో ఇంతకుముందు సర్వే చేసారు.ఏలూరు నగరంలోనే 681 ఇళ్ల ను మంజూరు చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యం

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈమహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.మన పరిసరాల పరిశుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.ఆరోగ్యమైన సమాజంతో అభివృద్ధి సాధ్యం అన్నారు. ప్రజల చైతన్యంతో ఇలాంటి మంచి కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముందుకురావాలనికోరారు. ఒకటిన్నర ఎకరాల విస్తీర్ణంలో అడ్వెర్డాన్ ట్యాంకు ఎంతోకాలమునుండి నిరుపయోగముగా ఉంటుందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషోర్, పెద్దలు సుబ్బారావు, జూపూడి సంజయ్య సారధ్యంలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ట్యాంకు చుట్టూ పిల్లలు ఆడుకోవడానికి,పెద్దలు వాక్ చేయడానికిఅణువుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు .అందరి సహకారంతో రోటరీ క్లబ్ వారు ముందుకు వచ్చి శ్రమదానంలోపాల్గొన్న వారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆల యాలు, మసీదులు,చర్చిలవద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి,ఎం.హెచ్.ఓ సోమశేఖర్, సిఎంఓ శివప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండు కిషోర్, ట్రెజరర్ బొండా వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ నడిపెల్లి నరసింహారావు, డైరెక్టర్స్ మడిపల్లి శేఖర్, ఎస్వీఆర్ సి జయవర్మ, షేక్ బాబాజీ సాహెబ్, సభ్యులు గుండు గిరి, సుధీర్, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో స్వచ్ఛ నగరంగా ఏలూరు

మొదటిపేజి తరువాయి

విచ్చేసిన ఏపీ స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఎండి బి.అనిల్ కుమార్ రెడ్డి,ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితో కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎంఆర్ పెదబాబు శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా పెద బాబు మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంగణంలో పెరిగిన గడ్డి,పిచ్చి మొక్కలను శ్రమదానం ద్వారా తొలగించి మొక్కలు నాటామన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్,జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిప్యూ టీ కమీషనరు బి.శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,యుడా చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాదు, మార్కెట్‌యార్డు చైర్మన్ మామిళ్ళ పల్లి పార్థసారథి,కార్పొరేటర్లు మున్నల కేదారేశ్వరి, వంకదార ప్రవీణ్ కుమార్, సబ్బన శ్రీనివాస రావు, దేవరకొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్, ఈదుపల్లి పవన్, లక్ష్మణరావు, మెప్మా సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, నగరపాలక సంస్థ ఉద్యోగులు, వార్డు సచివాలయ సిబ్బంది,క్లాప్ మిత్రాలు, పాల్గొన్నారు.

# జీవనశైలి విధానంతో వ్యాధులకు దూరం : సర్పంచ్ పద్మావతి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** : మహిళలు జీవనశైలి విధానాన్ని అలవర్చుకోవాలి . తద్వారా ప్రాణాంతకమైన వ్యాధులు నుండి కాపాడుకోవచ్చని సీతంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ తోటకూర పద్మావతి సీతంపేటలో స్వాస్థ్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా బయ్యనగూడెం పీహెచ్సి వైద్యులు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినారు. సర్పంచ్ తోటకూర పద్మావతి శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు శిబిరంలో నిర్వహిస్తున్నఆరోగ్య పరీక్షలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వైద్యాధికారి డా.వి.సత్యనారాయణ మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ , వంటి వ్యాధులు ప్రారంభ దశలో గుర్తించకపోతే చాలా ప్రమాదకరం అని వివరించారు.

ఈ కార్యక్రమలో ఆరోగ్య విస్తరణ అధికారి యల్ సుబ్రహ్మణ్యం,సొసైటీ ప్రెసిడెంట్ అల్లం నారాయణరావు, సీనియర్ టి డి పి నాయకులు, కేదాసు శివరామకుమార్, రాజులపాటి కృష్ణ, వైస్సార్ నాయకులు తోటకూర శ్రీనివాస్,బిజె పి నాయకులు రమణి రమేష్, కాకర్ల శ్రీను, సూపెర్వైసర్లు చాన్ బాషా,మరియమ్మ, ఏమ్ ఎల్ హెచ్ పి చైతన్య, బి యువరాజు, రవితేజ, ఏ ఎన్ ఏమ్ లు కె ఉమా,మాణికుమారి,హర్ష తున్నిషా, రాణి, సంహిత, వనితజ్యోతి హెల్త్ అసిస్టెంట్ సుబ్బారావు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## డీఎస్సి ఛాంపియన్ సిఎం చంద్రబాబు నాయుడే



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు చరిత్రను పరిశీలిస్తే డీఎస్సీలో ఛాంపియన్ చంద్రబాబు నాయుడే అని స్పష్టమవుతోందని జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అన్నారు. స్థానిక పట్టణం టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మెగా డీఎస్సీ సువర్ణాధ్యాయం అని,విజేతలకు సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ చే నియామక పత్రాలు అందించడం చాలా శుభ పరిణామం అని అన్నారు.రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, కౌన్సిలర్ కరుటూరి రమాదేవి, జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్, బొబ్బర రాజ్ పాల్, పాతూరి అంబేద్కర్ లు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, సొసైటీ ప్రెసిడెంట్ మానికల నాగేశ్వరరావు, షేక్ ముస్తఫా, కంపా రాజేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ చెలికాని రామారావుకు నివాళులు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** దివంగత నేత మాజీ ఎంపీ చెలికాని రామారావు వర్ధంతి సభ స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం మండల కార్యదర్శి రమణ రాజు అధ్యక్షతన జరిగింది. జాతీయ నాయకులు టీఎవీస్ రాజు చెలకాని రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర రాధాకృష్ణ,తాళ్లూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వై యస్ పాలెంలో ఆయుష్ అవగాహన కార్యక్రమం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోనియ ర్రంశెట్టి వారి పాలెం పంచాయితీ పితాని నరకానందుగల హోమియోపతి ఆసుపత్రిలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేదం, హోమియోపతి వైద్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ బాబులు ముఖ్య అతిథులుగా హాజరై, ఈ మందులు వాడటం వలన స్త్రీలు, పురుషులు, పిల్లలకు దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ గిరీష్, హోమియోపతి వైద్యులు డాక్టర్ శాస్త్రి అఖిల రోగులను పరీక్షించి తగిన సూచనలు చేశారు.మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, వైస్ సర్పంచ్ శ్రీదేవి, వాసు, మెడికల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి వర్జీనియా పొగాకు పండించొద్దు

– టుబాకో బోర్డు ఈడి విశ్వశ్రీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** టుబాకో బోర్డు నిర్దేశించిన పరిమితికి మించి వర్జీనియా పొగాకును రైతులు పండించవద్దని టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి విశ్వశ్రీ తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని టుబాకో బోర్డు వేలం కేంద్రాలను గురువారం ఈడి విశ్వశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈడి విశ్వశ్రీ మీడియాతో మాట్లాడుతూ పొగాకుకు మంచి ధర వస్తుంది,అధిక దిగుబడి వస్తోందని,పొగాకు పంటను అధికంగా పండిస్తే నష్టపోయేది రైతాంగమే అన్నారు. ఈ సీజను 142 మిలియన్లు పొగాకు పంటను అనుమతి ఇచ్చామని,గత ఏడాది 167 మిలియన్లకు అనుమతించామని తెలిపారు. పొగాకు ధరలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవన్నారు. నాణ్యమైన పొగాకును, అధిక దిగుబడిలో పండించడం తెలుసుకొని రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పొగాకు రైతులు సమావేశాలు నిర్వహించుకొనటానికి ఒక మీటింగ్ హాలు లాంటిది నిర్మించాలని కోరారని, దానిని పరిశీలిస్తున్నామన్నారు. టుబాకో బోర్డులో ఉద్యోగ అవకాశాలు రిక్రూట్ మెంట్ కల్పించడానికి ప్రభుత్వం అనుమతించిన రదని, త్వరలోనే ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. పొగాకు పంటలో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కూడా పరిశీలన జరుగుతోందన్నారు. సమావేశంలో టుబాకో బోర్డు రాజమండ్రి ఆర్ఎంజి ఎల్.కె ప్రసాద్,ఆక్షన్ సూపరింటెండెంట్లు శ్రీహరి, నాగేంద్ర, పొగాకు రైతు అధ్యక్షులు పరిమి రాంబాబు పాల్గొన్నారు.



## 2 నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవాలు

**ఏలూరు,మేజర్న్యూస్:** ద్వారతిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారికిఆశ్వయుజ మాస తిరు కళ్యాణోత్సవములు అక్టోబర్, 2వతేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ స్వామి వారి కళ్యాణము అక్టోబర్ 6వ తేదీ రాత్రి గం.8 లకు 7వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వారికి రథోత్సవము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అక్టోబర్2వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వామివారి నిత్యార్జిత కళ్యాణములు,అన్ని ఆర్జిత సేవలు జరుపబడవని ఈఓ మూర్తి తెలియజేసారు.

# రైతుల శ్రేయస్సుకు కృషి

– తడికలపూడి సొసైటీ ఛైర్ పర్సన్ తూతా బాలాజీ



**కామవరపుకోట,మేజర్ న్యూస్** : సొసైటీ పరిధిలోని గ్రామాల రైతుల శ్రేయస్సుకు తనవంతు కృషి చేస్తానని తడికలపూడి సహకార సంఘం ఛైర్పర్సన్ తూతా బాలాజీకుమార్ (బాలు) అన్నారు.గడిచిన ఐదు సంవత్సరాల్లో అప్పులు విచ్చలవిడిగా ఇచ్చేశారని వాటిలో చాలావరకు మొండి బకాయిలుగా మారాయని ఆబాపతు సుమారు 40లక్షల రూపాయల వరకు ఉండవచ్చని బాలు తెలిపారు. డిఫాల్టర్లకు నోటీసులు ఇచ్చామని రికవరీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెద్దమొత్తంలో డిపాజిట్ల సేకరణకు కృషి చేస్తామన్నారు.సొసైటీ ద్వారా బంగారంపై అప్పులు ఇస్తున్నామ న్నారు. సొసైటీలో లాకర్ల సదు పాయం ఉందని ప్రజలు వినియో గించుకోవాలన్నారు. సొసైటీలో యూరియా, డిఏపి, పొటాష్, సూపర్ వేపపిండి, అమ్మోనియం వంటి ఎరువులు అందుబాటులో ఉన్నా యన్నారు. ఎరువులకు ఎటువంటి కొరతలేదని ఆయన తెలిపారు.

## వై యన్ కళాశాలలో ఎన్సిసి ఎన్రోల్ మెంట్



నరసాపురం, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వైన్ కళాశాల నందు,7(ఏ) నేవల్ యూనిట్ వారి ఎన్. సి.సి.ఎన్ రోల్ మెంట్ – 2025 వ సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. లెఫ్ట్ నెంట్ ఎస్. రౌత్రాయ్ అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులకు శరీర ధారుడ్య పరీక్షలు,రాత పరీక్షలు, ఆరోగ్య పరీక్ష, ముఖాముఖి ద్వారా 20 మంది విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని లెఫ్ట్ నెంట్ ఎస్. రౌత్రాయ్ తెలియచేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ కనకారావు,డీన్, ఐ.క్యూ.ఏ.సి.కో ఆర్డినేటర్ డాక్టర్ గంధం రామకృష్ణ లువిచ్చేసి విద్యార్థులను అభినందించారు. కళాశాల ఏ.ఎన్.ఓ. సబ్ లెఫ్ నెంట్ జి.సునీత 7(ఏ) నేవల్ యూనిట్ పి.ఐ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం పట్టణములో స్వచ్ఛ ఉత్సవం




**నర్సాపురం, మేజర్ న్యూస్** : స్వచ్ఛ్ ఆంధ్ర జాయింట్ సెక్రటరీ అండ్ కమీషన్ డైరెక్టర్, స్వచ్ఛభారత్ – అర్బన్ ఎండీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, విజయవాడ వారు జారీ చేసిన ఆదేశాల ననుసరించి ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు 15 రోజుల పాటు స్వచ్ఛఉత్సవం జరపవలసి ఉన్నది. స్వచ్ఛతా–హే–సేవ–2025 కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలతో 15 రోజులు పాటు పురపాలక సంఘ పరిధిలో నిర్వహించవలసిన కార్యక్రమాలు తెలియజేశారు. అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎమ్.అంజయ్య ఆధ్వర్యంలో పర్యావరణ నిబంధనలకు అనుగుణముగా పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సెక్రెటరీలు,పబ్లిక్ హెల్త్ వర్కర్లుతో శ్రమదాన్ (ఒక రోజు, ఒక గంట, ఒకే సారి) కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం గం.7 లకు మిషన్ హై స్కూల్ రోడ్డు నుండి పంజా సెంటర్ వరకు ఈ కార్యక్రమం జరిగింది.

# స్వర్ణాంధ్ర కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావసభ



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోనిసీతారాంపురం లోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవకు ప్రతిరూపం అని సేవ ద్వారానే విద్య అనేది సార్థకం అవుతుందని చెప్పారు. కళాశాల కోశాధికారి కె.వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ నేటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రేపటి భవిష్యత్తుకు కాబోయే నాయకులని చెప్పారు. కళాశాల డైరెక్టర్ అద్దాల శ్రీహరి మాట్లాడుతూ నేటి యువత దేశానికి వెన్నెముకని ఎన్ఎస్ఎస్ సేవ ద్వారా యువత దృఢంగా తయారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కార్యక్రమాలలో అలాగే ఎకడమిక్ కార్యక్రమాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ టివివి ప్రసాద్, ఎస్ కీర్తి కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్,ఎస్ అండ్ హెచ్ విభాగాధిపతి వి.స్వామినాథం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విస్సా మాణిక్యాలరావు, ఎంవీ కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, టీచింగ్,నాన్ టీచింగ్, వాలంటీర్లు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్యం కోసం పరిశుభ్రత పాటిద్దాం

**: ఎంపీడీవో కిరణ్**



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మండల ప్రజా పరిషత్ అధికారి కే .కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో నిర్వహించిన ,– స్వచ్ఛత హి – సేవ కార్యక్రమాన్ని అధికారులు తో నిర్వహించారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ చెత్తను ప్రదేశాలలో వేయకుండా చెత్త బుట్టలో వెయ్యాలనే తెలియజేశారు . అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలా దేవి మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛత ఆంధ్ర ,స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛభారత్, వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించడంతో గ్రామాలలో వ్యాధులు తగ్గాయని సర్వేలు తెలుపుతున్నాయన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్, పరింపూడి పంచాయతీ కార్యదర్శి సురేష్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, ముప్పిడి చిన్నబాబు, మట్ట శ్రీను ,వీఆర్వో బొట్టు వెంకటేశ్వరరావు ,సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎమ్.అంజయ్య గురువారం ఉదయం 5లకు పురపాలక సంఘం నందు పనిచేస్తు న్నరెండు డివిజన్ లలోని పబ్లిక్ హెల్త్ వర్కర్ల అటెండెన్స్ ను తనిఖీ చేశారు.అనంతరం పట్టణములోని 27 వార్డులో పర్యటించి అక్కడ జరుగుచున్న శానిటేషన్ (డిసిల్టేషన్) పనులను పరిశీలించి,శానిటేషన్ మెరుగు పరచుటకు శానిటరీ ఇన్స్పెక్టర్ లకు, శానిటరీ సెక్రెటరీ లకు మేస్త్రి లకు పలు సూచనలు చేశారు.

## పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

**: ఎంపీడీవో నిఖిల్**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శానిటేషన్ కార్మికుడు ఆరోగ్యంగా ఉండటమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తుందని ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛత హిసేవ 2025 కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శానిటేషన్ కార్మికుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో శానిటేషన్ కార్మికులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులు అందజేశారు. ఆరోగ్య పరిరక్షణ, శుభ్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యులు బి.మణికంటేశ్వర్, పి.పవన్ కుమార్, సి హెచ్ ఓ శ్రీనివాసరాజు, పారామెడికల్ కూరం ప్రసాద్, ఎంఎల్ టి మంగతాయారు, పంచాయతీ కార్యదర్శి అశోక్, పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## 16 వరకు రాష్ట్రీయ పోషణ కార్యక్రమాలు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం కుక్కునూరు మ ండల పరిధిలోని కొర్లకు ంట అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోష ణ మహోకార క్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ ఎనిమిదవ రాష్ట్ర య పొ సన మహా కార్యక్రమాలు అక్టోబర్ 16 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతుందని,గర్భిణీలు చిన్నపిల్లలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోవాలని,వయసుకు మించి ఎక్కువ బరువు ఉన్నట్లయితే వారిని స్థూల కాయంగా ఉంటారని ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలుపాలుగుడ్డు తీసుకోవ డం ఆరోగ్యానికి చాలా మంచిదని వారన్నారు అనంతరం పిల్లలతో ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీ కుమారిఅంగన్వాడి టీచర్ సూర్యకాంతం ఆయా వెంకటలక్ష్మి గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఉత్సవ్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక సాయి బాలాజీ టౌన్ షిప్ నందు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, కౌన్సిలర్స్ తెలగారపు జ్యోతి, కరుటూరి రమాదేవి,బొబ్బర రాజ్పాల్ కుమార్, షేక్ ముస్తఫా, గుమ్మడి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ, చిట్రోజు తాతాజీ, కంపా రాజేంద్ర, కరణం రాంబాబు, సుంకర లక్ష్మణరావు, గెడా సుబ్రమ్మణ్యం, సానిటేషన్ సిబ్బంది, టౌన్ షిప్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో అంతర్జాతీయ వృద్ధుల మహోత్సవాలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అంతర్జాతీయ వృద్ధుల మహోత్సవముల సందర్భంగా వృద్ధులకు క్యారమ్స్, చదరంగం, 200 మీ, 400 మీటర్ల నడక పోటీలు జరిగాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకునూరి రామచంద్రరావు మహోత్సవాలను ప్రారంభించారు. ఈ పోటీలను అధ్యక్షులు కే కోటేశ్వరరావు, సెక్రటరీ పివీ రెడ్డి నిర్వహించారు.

## పొగాకు రైతులకు అవగాహన సదస్సు



**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్ :** పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేయటానికి టుబోకో బోర్డు కూడా పరిశీలన జరుపుతోందని టుబాకో బోర్డు చైర్మన్ విశ్వశ్రీ అన్నారు.స్థానిక పొగాకు బోర్డు వేలం కేంద్రం ఆవరణలో గురువారం పొగాకు రైతులకు ప్రత్యామ్నాయ పచ్చదనం,పంట మార్పిడి, పంటల సేద్యంపై పొగాకు రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈడి విశ్వశ్రీ మాట్లాడుతూ పొగాకు పంట సేద్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన పొగాకును పండించాలని అన్నారు. సమావేశంలో రీజినల్ మేనేజర్ జి.ఎల్.కె ప్రసాద్,ఆక్షన్ సూపరిటెండెంట్ శ్రీహరి, వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు పోలీస్ డ్రిల్ ఇరిగేషన్ సారాధ్యంలో పొగాకు పంట విక్రయించాలని కోరారు. రైతు నాయకుల అల్లూరి రామకృష్ణ ఈడీ విశ్వశ్రీని సన్మానించారు. అనంతరం ఈడీ పొగాకు వేలం కేంద్రంలో పొగాకు వేలం ను పరిశీలించారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమంను కూడా సందర్శించారు.

## గంటా రాజ్ కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

**– అతిథిగా హాజరైన ఎంపీపీ సోనీ**



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ గంటా రాజ్ కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మైలాబత్తుల సోనీ హాజరై మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గౌరవాధ్యక్షులు గంటా సుందర్ కుమార్ అధ్యక్షత వహించారు.

సభలో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాల్లో దాతల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 120 కుట్టు మిషన్ దళిత క్రైస్తవ మహిళలకు జీవనోపాధి నిమిత్తం ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. మహిళలకు శిక్షణ ఇప్పించినఅనంతరం మిషన్లు అందజేస్తు న్నామని కుట్టు మిషన్‌కి సుమారు 16వేలు అవుతుందని ఇవన్నీ కూడా ఉచితంగా ఇస్తున్నామని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఇంజేటి జాన్ కెనడి,మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు కాకిలేటి ఆనంద్ రాజ్ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు, రుస్తుం బాధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురి అరెస్టు



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠా ను అదుపులోనికి తీసుకొని, వారు దొంగతనాలకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు భీమడోలు ఎస్సై సుధాకర్ తెలిపారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు భీమడోలు పోలీసులు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల దొంగతనాల్లో ప్రధాన నిందితునిగా ఉన్న పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన దుగ్గింపూడి అశోక రెడ్డి తో పాటు సహ నిందితులుగా ఉన్న హర్యానా రాష్ట్రం మేవాడ్ జిల్లాకు చెందిన మరొక ముగ్గురిని భీమడోలు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. దొంగిలించిన పశువులు తరలించేందుకు వినియోగిస్తున్న బొలెరో వాహనాన్ని స్వాధీనపర్చుకున్నారు. వారు తెలిపిన వివరాల మేరకు ప్రధాన నిందితునిగా ఉన్న అశోక్ రెడ్డి హర్యానా జిల్లాకు చెందిన ముగ్గురితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. అతడి నేతృత్వంలో వీరు వివిధ ప్రాంతాల్లో రెక్కీనిర్వహించి పశు వులను దొంగతనం చేయడం, వీటిని చిలకలూరిపేట తరలించి అక్కడ గల ఒక ఒక ప్రాంతంలో భద్రపరిచి, ఆ తర్వాత క్రమంలో పశువులను విక్రయించేవారు.పోలీసులు నిర్వహించిన తనిఖీలలో అనుమానాస్పద పరిస్థితుల్లో నిందితుల పట్టుబడ్డారు. విచారణలో పశువుల దొంగతనాలు చేస్తున్నట్టు అంగీకరించారు. పశు వులనుతరలించే వాహనంతో పాటు, నిందితులు నలుగురిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## నూనె,పంచదార వాడకం వల్ల ఎన్నో అనర్ధాలు : ఐసిడిఎస్ పి ఓ ఊర్మిళ



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మంచి నూనె, పంచదార అధికంగా వాడటం వల్ల ఎన్నో అనర్ధాలు సంభవిస్తాయని,అనేక రోగాలకు ఇవి కూడా కారణం అవుతున్నాయని మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి బి ఊర్మిళ అన్నారు. గురువారంరుస్తుంబాధ పంచాయతీలెప్రసీ కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఊర్మిల మాట్లాడుతూ అవసరమైన ఉప్పు పంచదార మంచు నూనెలను ఉపయోగించాలని సూచించారు. చిన్న పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లను నేర్పించాలని,ప్యాకింగ్ పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. సాధ్యమైనంత మేర ఇంటిలో చేసిన వంటకాలను వేడిగా అందించాలన్నారు. మహిళలకు, కిషోరి బాలికలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గా భవాని, అంగన్వాడీ కార్యకర్త కొండలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు, ఈ- పంట నమోదుపై మార్గ దర్శకాలు తెలుసు కోవాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోళ్ళు, ఈ- పంట నమోదు ప్రక్రియ ల పట్ల కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలను రైతులు తెలుసు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి బి. దేవీ స్వరూప అన్నారు. గురువారం ఉదయం,సాయంత్రం మండలం లోని కొయ్యేటి పాడు, భట్ల మగటూరు,సత్యవరం, పొలమూరు,మారుటేరు, నెగ్గిపూడి, వెలగలేరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఆయా పరిధిల్లోని రైతులకు అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్థ నారి స్వశక్తి పరివా ర్ అభియాన్ ఆరోగ్య శిబిరం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** భట్ల మగుటూరులో గురువారం ఆలమూరు (భట్లమగుటూరు) పి హెచ్ సి నందు స్వస్థ నారి స్వశక్తి పరివా ర్ అభియాన్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ ఆరోగ్య శిబిరం లో మహిళలు, కౌమార బాలిక లకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వడ మైనది. వైద్యాధికారి డాక్టర్ వి. అనిల్ కుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ శిబిరం లో 195 మందికి స్క్రీనింగ్, బిపి సుగర్, క్యాన్సర్ స్కానింగ్ తో పాటు డాక్టర్ అమృత రత్న (గైనకాలజిస్ట్) గర్భిణి స్త్రీ లకు చెకప్, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు, ఈ కార్యక్రమం లో ఎంపీపీ కే. నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మీపతి రాజు తెలుగుదేశం అధ్యక్షులు జంగం చిట్టిబాబు, జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ, బిజెపి అధ్యక్షులు పేర్రాజు, గంట శ్రీను, జక్కంశెట్టి రామక్రిష్ణ, కూటమి నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది వెలుగు సిబ్బంది అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా పెంటపాడు మండలం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:**బీ పెంటపాడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎం.పీ.పీ దాసరి హేమావతి పై 14 మంది కూటమి ఎం.పీ.టీసీ లు అవిశ్వాస తీర్మానం వినతి పత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో వినత పత్రం అందించారు. పెంటపాడు ఎం.డి.ఓ కార్యాలయంలో పెద్ద ఎత్తున పెంటపాడు నాయకులు ఎంపిటీసీలు వెళ్లి ఎండిఓకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పుల్ల బాబి, పేరేంటి మైలవరపు పెద్దబాబు, కసిరెడ్డి మధులత, నంద్యాల వెంకన్న బాబు, బొజ్జల తాతారావు, కట్టు బోయిన వెంకటలక్ష్మి, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, డి సత్యనారాయణ, కొనత వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలు మండల వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



**భీమడోలు, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వ ర్యంలో గురువారం స్వచ్చత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు.ఏక్ దిన్,ఏక్ ఘంటా,ఏక్ సాత్ కార్యక్రమాన్ని వివిధ శాఖల సమన్వయంతో అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టామన్నారు. దీనిలో భాగంగా పరిశుభ్రత మెగా డ్రైవ్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ క్యాంపులు, అందరి భాగస్వామ్యంతో మానవహారాలు ఏర్పాటు చేయడం, అవగాహన సదస్సులు నిర్వహించడం చేపట్టామన్నారు. అనంతరం పొలసానిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ మెబైల్ క్యాంపును సందర్శించి మెరుగైన పనితీరుకు తగు సూచనలు చేసినట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

# నేవీ డిపో నిర్మాణంతో గిరిజనుల అభివృద్ధి



– బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** నేవీ ఆయుధ డిపో నిర్మాణంతో ఆ ప్రాంత వాసుల తలరాత మారడమే కాకుండా గిరిజనుల అభివృద్ధికి దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి పేర్కొన్నారు. గురువారం జీలుగుమిల్లిలోని బిజెపి సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ నివాసంలో నేవీ ఆయుధ డిపో నిర్మించాలనికోరుతూ బిజెపి నియోజకవర్గ గిరిజన మోర్చా నాయకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలంలోని వంక వారి గూడెం పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే ఆయుధ కర్మాగారాన్ని నిర్మించవద్దంటూ కొందరు గిరిజననాయకుల పేరుతో స్థానిక గిరిజనులకు లేనిపోని మాటలతో భయాందోళన సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు పలు ప్రాంతాలలో రక్షణ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు గుర్తు చేశారు. పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్,శాసనసభ్యులు చిర్రి బాలరాజు కృషితో నేవీ ఆయుధ డిపో మండలానికి రావడం గర్వించదగ్గ విషయమని అన్నారు.నేవీ డిపో నిర్మాణానికి కృషి చేస్తున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు భారతీయ జనతా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి దుర్గాప్రసాద్, కరిబండి నాగరాజు, మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, రేపాక గోపాలరావు, గుజ్జు ప్రసాద్, ఉకే సూర్యచంద్రం, ఐదు మండలాల బిజెపి అధ్యక్షులు నియోజకవర్గ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**ఆచంట,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సిద్దాంత కర్త, జనసంఘ్ ద్వితీయ అధ్యక్షులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఆచంట మండల బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆచంట మండల బిజెపి మాజీ అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, జాతీయ సమైక్యత సమగ్రత కోసం బలమైన రాజకీయ పక్షం ఏర్పడాలనే కాంక్షతో శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో జన్ సంఘ్ పార్టీ స్థాపించడం జరిగిందని వివరించారు.

మండల ప్రధాన కార్యదర్శి అందే బసవ గణపతి, సీనియర్ నాయకులు నెక్కంటి లక్ష్మణరావు,వేంద్ర సిద్దయ్య, కోనా సత్య ప్రసాద్, చెల్లు బోయిన ఉమామహేశ్వర రావు,దిర్శిపో శ్యాంబాబు,ఆరిమిల్లి సత్యనారాయణ, ఖండవల్లి వెంకట్రావు, ముమ్మిడివరపు నాగేశ్వరరావు,నేలపాటి ఏసు రత్నం పాల్గొన్నారు.

# 19 వరకు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు

**– ప్రతీ కటుంటుంబానికి ప్రతీ నెల ఎంత ఆదా అవుతుందో తెలపాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిఎస్టి తగ్గింపుతో ప్రతీ కటుంటుంబానికి ప్రతీ నెల ఎంత మేరకు ఆదా అవుతుందో తెలియజేసేందుకు సెప్టెంబర్, 26 నుండి అక్టోబర్, 19 వరకు జిల్లాలో "సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్" పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జీఎస్టీ 2.0 కింద ప్రజలకు కలిగే లబ్ధిపై అవగాహన కార్యక్రమాల నిర్వహణపై జీఎస్టీ అధికారులతో కలిసి గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ది కలుగుతుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. మొదటివారం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులు ధరల పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి వస్తువులపై, విద్యా, పారిశ్రామిక సంబంధమైన వస్తువులపై, ద్విచక్ర, కార్లు వంటి వాహనాలపై ఒకొక్క వారం ఒకొక్క అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఇందుకోసం జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ సచివాలయ స్థాయిలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేయాలని, జీఎస్టీ ఛాంపియన్స్‌గా ప్రభుత్వ సిబ్బందిని నియమించి జీఎస్టీ గతంలో ధరలకు ప్రస్తుత ధరలను సరిపోల్చి ప్రతీ కుటుంబానికి అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అవగాహన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించేలా పర్యవేక్షించాల న్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,వాణిజ్య పన్నుల శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో గళం విప్పిన డా.కామినేని శ్రీనివాస్



**అమరావతి/కైకలూరు, మేజర్ న్యూస్:** అసెంబ్లీలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాలపై గళం విప్పిన కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఈసందర్బంగా కామినేని మాట్లాడుతు గత ప్రభుత్వంలో గడచిన అయిదు ఏళ్లలో ప్రజలపై, నాయకులపై, అధికారులపై జరిగిన దాడులను దుశ్చర్యలను గుర్తుచేసారు. అధికారం అడ్డుపెట్టుకుని సొంత పార్టీ ఎంపీ పై జరిపిన దాడి మాజీ మంత్రులపై చేసిన దాడులు తప్పుడు కేసులు ఆడబిడ్డలు అని కూడా చూడకుండా అమరావతి రైతులపై చేసిన దాడిని తలుచుకుంటే హిట్లర్ కూడా జగన్మోహన్ రెడ్డి ముందు దిగదుడుపే అన్నట్టుగా రాష్ట్రాన్ని చిన్నా భిన్నం చేసాడు. తప్పుని తప్పు అని చెబితే కేసులు పెట్టడం జైలులో పెట్టి కొట్టించటం ఒక రకమైన రాక్షస పాలన చేసారు. ప్రతిపక్ష పార్టీ ఆఫీస్ పై దాడి చేయించటం, మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై రౌడీలను తీసుకువెళ్లి గొడవ చేస్తే వారికీ మంత్రి పదవులు ఇవ్వటం. పదవుల కోసం ఆ పార్టీ నాయకులు చేసిన గొడవలు మునుపెన్నడు నేను చూడలేదని అన్నారు. ఇలాంటి మరెన్నో జరిగిన సంఘటనలను గుర్చుశారు.

# శ్రీ విశాలాక్షి దేవి అవతారం



పాలకొల్లు,మేజర్ న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గురువారం శ్రీ విశాలాక్షి దేవి అలంకారంలో శ్రీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి క్యూ కట్టారు, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసి ప్రత్యేక పూజలు గావించారు. భక్తుల సౌకర్యార్థము అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు,

# ఆయుధ కర్మగారాన్ని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాలలో భూసేకరణ నిలుపుదల చేసి ఆయుధ కర్మగారాన్ని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెంలోని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు అధ్యక్షతన ఆదివాసి ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ మైదాన ప్రాంత మండలాలలో ఉన్న అడవులను సేకరించి పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించి ఆ ప్రాంతాన్ని షెడ్యూల్ ప్రాంతంగా నోటిఫై చెయ్యాలని కోరారు. ప్రభుత్వాలు జీలుగుమిల్లి,బుట్టాయిగూడెం మండలాల ఆదివాసీలపై ఎందుకు కక్ష కట్టాయో అయో అర్థం కావటం లేదని వాపోయారు. మూడుసార్లు గ్రామసభ వ్యతిరేకంగా తీర్మానించి నప్పటికీ ఆదివాసి అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవటం సమంజసం కాదని, పార్లమెంట్ సభ్యులు ప్రజాభి ప్రాయ సేకరణ కొరకు ఆదివాసీ నాయకులతో చర్చించడానికి సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం గంగరాజు, జిల్లా కార్యదర్శి కోర్స నాగేశ్వరరావు,కుంజా రమేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పూసం శ్రీను, కారం వెంకటేశ్వరరావు,ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, ఆదివాసీ నాయకులు కంగాల శ్రీనివాసరావు, మడకం దుర్గారావు, చోడెం దుర్గారావు మడకం రమేశ్, కొమరం రాము, బుద్ధులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కూరగాయలు పంపిణీ




జీలుగుమిల్లి,మేజర్ న్యూస్‌బీ శానిటేషన్ కార్మికుడు ఆరోగ్యంగా ఉండడం కోసం కూరగాయలు అధికంగా తీసుకోవాలని ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట బాలరాజు పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమం లో భాగంగా పి అంకంపాలెంలో శానిటేషన్ కార్మికులతో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట బాలరాజు సర్పంచ్ బుద్ధ జగ్గారావు పారిశుధ్య పనులు చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు కూర గాయలు పంపిణీ చేశారు. కార్మికుడు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామపంచాయతీ ఆరోగ్యంగా ఉంటుందని వ్యక్తిగత ఆరోగ్యం ముఖ్యమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సంకుల రామకృష్ణ, మంగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## రోగ నిరోధక శక్తి మెరుగుపడేలా కృషి చేయాలి



**మండవల్లి /కైకలూరు,మేజర్ న్యూస్ :** మండవల్లి మండలం ఉనికిలి గ్రామ పరిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్వస్తినారి స్వశక్తి పరివర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరోగ్య విషయాలపై స్వచ్ఛంద సంస్థ కృష్ణ యువజన సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన క్యాన్సర్ స్కానింగ్ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పరీక్షలు అంగన్వాడి సిబ్బంది ఆశా సిబ్బంది హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరస్ సోకిన తరువాత వివిధ దశల్లో లక్షణాలు కనిపిస్తాయి. చాలామందిలో వైరస్ సోకినట్లు ఆలస్యంగా తెలుస్తుంది. మరి కొంతమందిలో జ్వరం తలనొప్పి శరీరంపై దద్దర్లు, బరువు తగ్గటం, విరోచనాలు ఇలాంటి లక్షణాలను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఎయిడ్స్ సోకిన వారందరికీ జీవిత కాలం ఏ ఆర్ టి అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో చలసాని కోటయ్య,నిమ్మగడ్డ బుజ్జి,మెడికల్ ఆఫీసర్ శృతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఝాన్సీ,సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మహిళ మృతి





పాలకొల్లు,మేజర్ న్యూస్: మండలంలోని పూలపల్లి గ్రామంలో వివాహిత తోట ఝాన్సీ (33) అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఆమె భర్త పెద్దిరాజు ఆమెను కొట్టి చంపాడంటూ ఝాన్సీ బంధువులు ఆరోపిస్తున్నారు. రాత్రి భార్య,భర్తల మధ్య గొడవ జరిగితే ఝాన్సీ బంధువులకు తెలియచేయకుండా ఉదయం ఉరి వేసుకుని చనిపోయిందని బంధువులు ఆరోపిస్తున్నారు.

మృతురాలికి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు,పాలకొల్లు ప్రభుత్వ హాస్పటల్ నందు సేవ పంచినామా నిమిత్తం మార్చురీకి తరలించారు,పాలకొల్లు పట్టణ సీఐ రజిని కుమార్, ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేగవంతంగా నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పనులు



ఏలూరు,మేజర్ న్యూస్: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ పనులకు సంబందించిన భూ సేకరణ పనులు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి, మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి,ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, తదితర పనులకు గాను జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో గుర్తించిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలన్నారు. మిగిలి ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణ కు అవసరమైన భూములను గుర్తించాలని, భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో, డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు.భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం, అల్లూరి సీతారామరాజు జిల్లా భూసేకరణ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.

## రూ.57 లక్షలతో లక్ష్మీదేవిగా గ్రామ దేవత బలుసులమ్మ తల్లి





తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ తల్లిని లక్ష్మీదేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి నేతృత్వంలో 57 లక్షల రూపాయలతో అమ్మవారి ఆలయాన్ని గర్భాలయాన్ని వివిధ నూతన కరెన్సీ నోట్లతో అలంకరించారు. వివిధ ఆకృతులలో ఉన్న అలంకరణ చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చారు. గోత్రనామాలతో కుంకుమార్చన చేసుకుని వారు కమిటీ వారిని సంప్రదించాలని నిర్వాహకులు తెలియజేశారు. శుక్రవారం నిర్వహించే మహాలక్ష్మి సామూహిక కుంకుమ పూజలను కమిటీ వారి సూచన మేరకు పూజకు సంబంధించిన రసీదులు తీసుకోవాలని తెలియజేశారు. గతంలో నిర్వహించిన దానికి భిన్నంగా అద్భుతంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలియజేశారు.

## 2న చిన్నపుల్లేరులో మైక్రో వాటర్ ఫిల్టర్లు ప్రారంభోత్సవం

ఉండి,మేజర్ న్యూస్: సుమారు 10లక్షల అంచనా వ్యయంతో జలజీవన్ మిషన్ పథకంలో ఏర్పాటు చేస్తున్న మైక్రో వాటర్ ఫిల్టర్లు అక్టోబర్ రెండు నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి అని ఉండి మండలం చిన్నపుల్లేరు గ్రామ సర్పంచ్ భర్త మూడో వార్డు సభ్యులు పెన్మెత్స రామరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమ గ్రామానికి కేటాయించిన జలజీవన్ మిషన్ పథకాన్ని నిలుపుదల చేశారని కానీ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజును కలిసి తమ గ్రామంలో త్రాగునీటి సమస్య గురించి వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన సుమారు పది లక్షల రూపాయలను జలజీవన్ మిషన్ పథకంలో కేటాయించి మైక్రో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మైక్రో వాటర్ ఫిల్టర్ ల ద్వారా గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు జలాలను అందించడం జరుగుతుందని తమ గ్రామ మంచినీటి సమస్యను తీర్చిన కనుమూరి రఘు రామకృష్ణంరాజుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం లక్ష్యాలు పూర్తి చేయాలి





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్: భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం గురువారం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డ్వామా, డీఆర్ డీఏ, డిపిఓ, ఫిషరీస్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, సిపిఓ, కార్మిక శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని ఎంపీడీవోలతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో 2024 -25 సంవత్సరంలో మంజూరైన మినీ గోకులం క్యాటిల్ షెడ్ల నిర్మాణాలను వారం లోపుగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 2025 – 26 సంబంధించి కొత్త క్యాటిల్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 1,86,980 జాబ్ కార్డులు ఉండగా, 3,08,329 మంది శ్రామికులు ఉన్నారన్నారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో వేతనాలు కింద రూ.101.18 కోట్లు, సామాగ్రి కింద రూ.44.82 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. జాబ్ కార్డ్ లు ఈకేవైసీ సెప్టెంబర్ 30 లోపుగా పూర్తి చేసుకోవాలని సూచించారు.జిల్లాలో మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు అందరూ పిట్లను ఏర్పాటు చేసుకోవాలని, డ్రైనేజీల్లో పైపులను పెట్టకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. బగ్గేశ్వరం, వీరవాసరం, రేలంగి తదితర హైవే రోడ్డు మార్జిన్ లో ఎక్కువగా చెత్తను దంపు చేస్తున్నారని, చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డంపింగ్ యార్డు సమస్య ప్రధానంగా ఉందని పొడి చెత్త, తడి చెత్త వేరు చేయకపోతే డంపింగ్ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. పి4లో భాగంగా బంగారు కుటుంబాలతో దాతల అనుసంధాన ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. కౌశలం సర్వే లక్ష్యం మేరకు ఇంకా పూర్తి కాలేదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం జీఎస్టీ క్యాంపెయిన్ నిర్వహించడానికి సంకల్పించడం జరిగిందని, ఆయా శాఖలలో జీఎస్టీ మార్పులను ప్రచారంలో భాగంగా చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, డిపిఒ ఎం.రామ్ నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఎంఎస్-ఎస్ వేణుగోపాల్, సిపిఒ కె.శ్రీనివాసరావు, మత్స్య శాఖ ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఎంపీడీవోలు, ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి ప్రసాదాలయం నిర్మాణానికి రూ.1,00,116 లు విరాళం



ఏలూరుమేజర్న్యూస్ : స్థానిక ఆదివారపు పేటలో శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం నందు గల వెనుక స్థలం నందు ఆలయ వ్యవ స్థాపకులు ఇసుకపల్లి తాతారావు వారి ఆధ్వర్యంలో శ్రీ సాయి ప్రసాదాలయ, ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనులు సాయి సేవకుల సహకారంతో సర్వ వేగంగా పూర్తి అవుతున్న తరుణంలో సాయి సేవకులు చిట్టి బొమ్మ ఆనందరావు శ్రీమతి విజయలక్ష్మి దంపతులు ఆలయ అభివృద్ధి కొరకు 100,116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ తరుణంలోనే నీరుకొండ అప్పారావు దుర్గ దంపతులు సాయిప్రసాద ఆలయం నిర్మాణంలో భాగంగా 75వేలు విలువగల టేకు గుమ్మాన్ని బహుకరణ చేశారు.ఈ సందర్భంలో తాతారావు మాట్లాడుతూ ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వారి సహకారంతో సాయి సేవకులు, భక్తులు తమకు కలిగిన ధన రూపేన,సిమెంటు, ఇసుక,ఇటుక,ఐరన్ వగైరా మెటీరియల్ రూపేనా సహకారం అందించడంతో ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయంగా ముందుకు సాగుతుందని అన్నారు. సాయి ప్రేమ మందిరానికి విచ్చేసిన యావన్మంది భక్తులచే ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర్ సాయి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.అనంతరం అఖండ అన్న సమారాధన నిర్వహించారు.

## చట్టపరమైన దత్తత పిల్లలులేని దంపతులకు శ్రేయస్కరం






ఏలూరు,మేజర్న్యూస్: చట్టపరమైన దత్తత తీసుకోవడం పిల్లలు లేని దంపతులకు శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహ నందు ఆశ్రయం పొందుతున్న ఏడు నెలలు వయసు కలిగిన రామ్ చరణ్ అనే బాబును కేరింగ్స్ ద్వారా నాలుగు సంవత్సరముల క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్న పిల్లలు లేని తెలంగాణ రాష్ట్రమునకు చెందిన దంపతులు సర్గం. ఆంజనేయులు,గాయత్రి ఆర్ఓమహబూబ్ నగర్, మహబూబ్ జిల్లా,వారు దత్తత కార్యక్రమంలో భాగంగా వారి అన్ని డాక్యుమెంట్స్ సరిగా చూసిన తర్వాత జిల్లా దత్తత కమిటీ వారు అప్రూవల్ ఇచ్చిన తరువాత ప్రీ అడాప్షన్ పోస్టర్ కేర్గా గురువారం బాబును దంపతులకు కలెక్టర్ వెట్రి సెల్వి అందించారు. తదుపరి రెండు నెలల తర్వాత సదరు దత్తత తల్లిదండ్రులు బాబుతో సహా కలెక్టర్ ముందు హాజరయ్యి ఫైనల్ దత్తత ధ్రువీకరణ పత్రమును పొందవలసి ఉంటుంది.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిల్లలులేని దంపతులు ఎవరైనా కానీ దత్తత తీసుకోవాలనుకున్న వారు కేరింగ్స్ పోర్టల్ ద్వారా చట్టబద్ధమైన దత్తతకు వెళ్లవలసిందిగా తెలియజేసినారు. దత్తత నియమ నిబంధనల గురించి విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్ర వేణి, శిశు గృహ మేనేజర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

– బిజెపి కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచన



భీమవరం,మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త, మహనీయులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హాజరై పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన భారతీయ జనసంఘ్‌ను డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీతో కలిసి స్థాపించిన వారిలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ముఖ్యులు అని కొనియాడారు. ఆయన 15 సంవత్సరాల పాటు జనసంఘ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని గుర్తుచేశారు. బిజెపికి పునాదిగా నిలిచిన సిద్ధాంతాలు, విలువలు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వే అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. బిజెపి విధానాలను,ఆశయాలను నిర్వచించే 'ఏకాత్మ మానవతావాదం' సిద్ధాంతంతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరాలనే "అంత్యోదయ సిద్ధాంతం" పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పేర్కొన్నవే అని తెలిపారు. బిజెపి కార్యకర్తలుగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, అంత్యోదయ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మబిజెపి నాయకులు కాయిత సురేంద్ర,అడబాలశివ,వబ్బిలిశెట్టిప్రసాద్ రావు,పచ్చిగోళ్ళ వెంకటేశ్వరరావు, కే.లక్ష్మి, చదలాడ విజయ్, షేక్ మొహిద్దీన్ రాజు,భూపతిరాజు సుబ్బరాజు, గోవర్ధన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేక ఆధార్ క్యాంప్

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : ఈనెల 26వ తేదీన ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 26వ తేదీ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇంటి పేరులోగాని పేరులోగాని ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆయన కోరారు. తక్కువ రుసుముతో ఆధార్ సేవలను వినియోగించుకోవచ్చు అని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ముదురుతున్న చిన్నపుల్లేరు మంచినీటి చెరువు వివాదం



ఉండి,మేజర్ న్యూస్: ఉండి మండలం, చిన్నపుల్లేరు గ్రామంలోని మంచినీటి చెరువులోకి మురుగునీరు చేరుతోందన్న వివాదం మరింత ముదురుతోంది. గత మూడు రోజుల క్రితం ఈ సమస్యపై పత్రికల్లో వార్తలు రావడంతో, గ్రామ ప్రెసిడెంట్ ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చారు. అయితే, ఆ వివరణపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, సర్పంచ్‌ను సూటి ప్రశ్నలతో నిలదీస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామంలోని మంచినీటి చెరువులోకి మురుగునీరు వెళ్తోందని వచ్చిన ఆరోపణలపై గ్రామ సర్పంచ్ భర్త స్పందిస్తూ, 'మా ఇంటి నుంచి మురుగునీరు చెరువులోకి వెళ్లడం లేదు. కేవలం వాటర్ ట్యాంకు, సంపు శుభ్రం చేసినప్పుడు మాత్రమే ఆ నీరు బయటకు వస్తుంది," అని వివరణ ఇవ్వడంతో పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తూ "పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాతే మీ ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఎందుకు తవ్వుతున్నారు? ఇన్నాళ్లు లేనిది, ఆ డ్రైనేజీకి ఇప్పుడు హఠాత్తుగా అడ్డుకట్ట ఎందుకు వేశారని వారు ప్రశ్నించారు. మీ వైపు ఎలాంటి తప్పు లేకపోతే, సమస్యను కప్పిపుచ్చేందుకు ఇప్పుడు ఈ పనులు ఎందుకు చేస్తున్నారు? ఎప్పటినుంచో ఉన్న డ్రైనేజీని ఇప్పుడే ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చిందని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ పరిణామంతో గ్రామంలోని వాతావరణం వేడెక్కింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బొర్రా సువర్ణ రాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు బుద్ధరాజు శ్రీనివాసరాజు, పెద్ద పుల్లేరు రూరల్ బ్యాంక్ డైరెక్టర్ దేనబోయిన గంగరాజు, గుడ్ల బలరాముడు, తానింకి శివరామ కృష్ణ,భలే మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.

# ఔత్సాహిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్: కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి, ఇన్వెస్టర్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. తొలుత పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపిస్తున్న ఔత్సాహికవేత్తల అభిప్రాయాలను, ప్రస్తుతం కొనసాగుతున్న పరిశ్రమల వివరాలను,కొత్తగా ప్రారంభించబోయే పరిశ్రమలు,వ్యాపారాలు, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రంగాలకు సంబంధించిన ఇన్వెస్టర్లతో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని, పరిశ్రమల స్థాపనకు సొంత భూమి కలిగిన యజమానులతో భాగస్వామ్యంగాని, లేదా బ్రాండెడ్ కంపెనీలతో టై అప్ చేసుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందిస్తుంది అన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహి కవేత్తలకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలను అందించడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. పర్యాటక రంగం, ఫర్నిచర్, గార్మెంట్స్ విభాగాలలో ఏకో టూరిజం ప్రాజెక్టులు,పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా పలువురు పేరుపాలెం బీచ్, కేపీ పాలెంలలో రిసార్ట్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఇన్వెస్టర్లను అభినందిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

పారిశ్రామిక, సేవ రంగాల్లో అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు, బ్యాంకు రుణాలు మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం.రామ్ నాథ్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఈ జి.వెంకటరమణ, ఫిషరీస్ ఏడి ఎల్.ఎన్ రాజు, ఎలక్ట్రికల్ ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏలూరులో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన



ఏలూరు,మేజర్ న్యూస్ : ఈ నెల 26వ తేదీ ఉదయం 10:30గంటలకు ఏలూరు క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11:30 లకు ఏలూరు క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5:30లకు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఏలూరు ప్రభుత్వ ఆస్ప త్రిలో నూతన మెడికల్ పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఛాంబర్స్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



పాలకొల్లు, మేజర్ న్యూస్ : స్థానిక బిఆర్ఆర్ ,జి కె ఆర్ ఛాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు మాట్లాడుతూ జాతీయ యువజన, క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1969 సెప్టెంబర్ 24న విద్యార్థులలో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించుటకు ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేయబడినది అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణతో కూడిన దేశభక్తిని సామాజిక సేవా కార్యక్రమాలకు అవగాహనకల్పించుకుని రక్తదానం,శ్రమదానం ,క్లీన్ అండ్ గ్రీన్,వరద బాధితులను ఆదుకొనుట వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రశంసలు పొందుతున్నారని అన్నారు.

## ఆది కర్మయోగి కార్యక్రమంపై గ్రామ విజన్ ప్లాన్ సిద్ధం



ఏలూరు,మేజర్ న్యూస్: ఆది కర్మయోగి 'కార్యక్రమంపై గ్రామ విజన్ ప్లాన్ ను సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శికి తెలియజేసారు. ఆది కర్మయోగి ' కార్యక్రమంపైగ్రామ విజన్ ప్లాన్ రూపకల్పనపై ఢిల్లీ లోని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి జిల్లాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో ఏలూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆది కర్మయోగి 'కార్యక్రమంపై గ్రామ విజన్ ప్లాన్ ను సిద్ధం చేస్తున్నామని, అనంతరం ప్రత్యేక గ్రామ సభలలో ప్రజల ముందు ఉంచి ఆమోదింపజేస్తామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ సభలలో ఆది కర్మయోగి గ్రామ విజన్ ప్లాన్‌ను ఆమోదింపజేసిన అనంతరం నివేదికలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపించాలని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో పారిశుద్ధ్య పనులు



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామంలో గురువారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో సర్పంచ్ దొండపాటి వెంకట్, పంచాయతీల విస్తరణ అధికారి నాగేంద్ర కుమార్, కార్యదర్శి మండల యుగంధర శ్రీనివాస్, ఐ సి డి ఎస్ పి ఓ ఊర్మిళ, సూపర్వైజర్ దుర్గ భవాని తదితరులు రోడ్లను ఊ డ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.